విడి పత్రిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 103237 జనవరి 27 వ తేది 1936 సోమవారము అర్ధ సం॥ చందా రూ. ౩

సంపుటము ౧౦ { తూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ మాఘ శు॥ ౩ సోమవారము. ౨౨ ఇస్ఫందియారు ౧౩౪౫ ఫ. { సంచిక ౭౨

జార్జిచక్రవర్తిగారి అంత్యక్రియల ఉత్సవములు

సాండ్రింగ్‌హాము చర్చివద్ద కొద్దిపాటికాలము జార్జిచక్రవర్తిగారి పరివారము ఒకటిగకూడిరి. శవపేటికతోకూడ వారందరును ఆచర్చినుండి రెండున్నర మైళ్లదూరములోనున్న రైల్వేస్టేషనువద్దకు నడుచుపోయిరి. వారెల్లరును స్టేషనువద్దకు చేరుటకు గంటకాలముపట్టెను. కీర్తిశేషుని శవము తుపాకులుంచబడియుండిన బండిపై నుంచబడెను, ఆబండికి ఇరుపార్శ్వములందును నలుగురువంతున సైనిక రక్షకభటులు నడచుచుండిరి. చర్చిగేటునుండి స్టేషనువరకు జార్జిచక్రవర్తిగారి పిల్లంగ్రోవినాదుదళమునకు అధిపతియగు మేజర్ ఫార్సిత్ గారు ఆర్తరాగమున పిల్లంగ్రోవి నూదుచువచ్చిరి.

కఠిన మనస్సులనుగూడ కరగించగల దృశ్యము

ఎడ్వర్డుప్రభువు శోకభారితమై యున్నట్లు వారిముఖమే చాటుచుండెను. తమతండ్రిగారిని గొనిపోవుచున్న బండికి దగ్గరగా వెనుకనే ఎడ్వర్డుప్రభువు నడచుచుండెను. వారివెనుక వారి సోదరులు వచ్చుచుండిరి. కిటికీలన్నియు పూర్తిగ మూయబడియుండిన బండిలో మేరీ మహారాణిగారు వెనుకవచ్చుచుండిరి. ఆమెతో గూడ యార్కు ప్రభ్వియును, ఆమెయొక్క కుమార్తెయును ఆబండిలోనుండిరి. ఇంక వెనుకవైపు వారికొన్ని బండ్లు వచ్చుచుండెను. వానిలో మరికొందరు స్త్రీలును, దాసీజనమును యుండిరి. కింగు జార్జిగారు వేటాడుటకు వెడలునపుడు ఉపయోగించుచుండెడివారి యొక్క ధవళాశ్వము "జాక్" ఆ ఊరేగింపులో నడుచుచుండెను.

జార్జిగారిశవమును లండనుకు తెచ్చుచుండిన రైలుప్రయాణము చేయుచుండగా మార్గముపొడవునను రైలుబాటను పక్కజేయువారు ఒకరికొకరు కొంతమేర దూరములో నిలిచియుండిరి. రైలుబండి కింగ్సు క్రాస్ స్టేషనుకు వచ్చినవెంటనే ఎడ్వర్డుప్రభువు మొట్టమొదట బండిలోనుండి క్రిందికిదిగిరి. వారు తమతల్లిగారికి చేయిసహాయమిచ్చి బండిలోనుండి క్రిందికిదింపిరి.

సామ్రాజ్యాధిపత్యమునుసూచించు కిరీటము శవపేటికపై నుంచబడెను. తుపాకులున్నబండి శవపేటికను తీసికొని స్టేషనునుండి కదలెను. రాజుగారు ఆబండివెంటబడిరి, రాజుగారిముగ్గురిసోదరులును. ఎడ్వర్డు ప్రభువుగారును రాజుగారివెంబడనే నడచుచుండిరి. జార్జిచక్రవర్తిగారిశవము వెస్టుమినిస్టర్ మందిరమునకు తీసుకొనిపోబడుచుండెను. జార్జిచక్రవర్తిగారిని వదలియుండనేరనిమిత్రుడు, "ఫ్లాష్బోట్టి" యను రామచిలుక, సాండ్రింగ్‌హాము స్టేషనువద్దనుండి శవపేటికను వెంబడించు పరివారముతోగూడ వచ్చెను. ఆకు-కము మూయబడియుండిన ఒక పంజరములో నుంచబడెను.

వెస్టుమినిస్టరు మందిరము

జార్జిచక్రవర్తిగారి శవము వెస్టుమినిస్టర్ మందిరమువద్దకు వచ్చిచేరినతోడనే కాంటర్బరి ఆర్చిబిషప్పుగారు శవపేటికను సగౌరవముతో స్వీకరించిరి. శవపేటికతోగూడ మేరీరాణి మందిరమునకువెళ్లిరి. తల్లిగారితోగూడ ఎడ్వర్డు ప్రభువుగారుగూడ వెళ్లిరి. వారి అనంతరము రాజకుమారులును, రాజకుమార్తెయును, రాజకుమారుల భార్యలును లోనికివెళ్లిరి. వెస్టుమినిస్టర్ మందిరములో అధిక చీకటిగనుండు భాగమున శవమును ప్రదర్శించుటకై ఎత్తుగ తాత్కాలికముగా నిర్మింపబడిన ప్రదేశమున శవపేటిక యుంచబడెను. మైనపువత్తులు యిచ్చుచున్నకాంతులు, ఆకాంతులు కిరీటముపై బడుటవలన ఏర్పడిన ప్రతికాంతులు చీకటిని కొంతవరకు బాపుటకు తోడ్పడినవి. సాయంకాలము ౪-౨ గంటలపుడు ఆర్చిబిషప్‌గారు శీఘ్రకాలములో ప్రార్థనలను జరిపిరి. ప్రార్థనానంతరము, వెస్టుమినిస్టరులోని గాయకబృందము "పరలోకప్రభువగు సంరక్షకా! నా ఆత్మను ఉద్ధరింపుము" అను సంకీర్తనమును మనస్సునకు నచ్చునట్లు ఘనముగపాడిరి.

అటుతర్వాత ౪-౧౫ గంటలపుడు రాజకుటుంబపు వారందరును అచోటువిడిచి వెళ్లిరి. తదనంతరము పార్లమెంటులోని సభ్యులు శవముంచబడినస్థలముచుట్టును చేరిరి. కీ॥ శేషుని వారందరు ఆలోకించి అచ్చటినుండి వెడలిపోయిరి. శవమును భద్రముగ జూచుచుండుటకై ఆయుధధారులగు నలుగురు గౌరవనీయులును, రాజ పరిచారకవర్గమునకు జెందిన నలుగురు యుద్ధభటులును అచ్చట పడియుండిరి. ౨౮ వ తేదివరకిట్లేయుంచబడును. అంత్యక్రియలసమయమున రెండునిమిషముల కాలము నిశ్శబ్దముగనుండవలసినదని గవర్నమెంటువారు ఉత్తరువుచేసిరికాని, వ్యాపారమునుకట్టిపెట్టనక్కర్లేదుగాక నగరములుగూడ నలుగునసభావముతో ప్రభుత్వశాఖాంగములన్నియు మూయబడవలెననియు, దుకాణములమాత్ర విషయమున బలాత్కారముండరాదనియు వ్యక్తులయిష్టమువచ్చినట్లు మెలగవచ్చుననియు రాజాగారు తెలిపిరి. కావున యాదినము దుఃఖదినముగ పాటింపవలెననెడి నిర్బంధము లేకుండెను.

కోహినూర్ వజ్రము క్రిందపడుట

అంత్యక్రియల సందర్భమున జరిగినఊరేగింపులో కింగ్సుక్రాస్ వద్దనుండివచ్చుచుండగా హిందూదేశమునుండి తీసికొనిపోబడియుండిన చాల్మకవజ్రము, కోహినూరు వజ్రమునది చెక్కబడియున్న నిలువ నల్లుపడి కిరీటమునుండి క్రిందపడినది. శవపేటికతోకూడ నుండి నశ్రద్ధికారి దానిని ఎత్తుకొని వెస్టుమినిస్టరుమందిరము చేరినతర్వాత మరల దానినికిరీటములో పెట్టెను.

క్రొత్తచక్రవర్తిగారి వాగ్దానము

కీ॥ శే॥ పంచమజార్జి చక్రవర్తిగారి కుమారులగు ఎడ్వర్డు [ప్రిన్సుఆఫ్‌వేల్సు] గారు ఇంగ్లాండుదేశపు ౮ ఎడ్వర్డుప్రభువుగ లండనులో సెంట్ జేమ్సు రాజనగరువద్ద జనవరి ౨౨ వ తేదినాడు ప్రకటింపబడిరి. ఆసందర్భమున జరిగిన ఉత్సవము చాలగొప్పది అతిప్రాచీనాంగ్లేయ సంప్రదాయముల ప్రకారము జరిగెను. మొదట సైనిక ప్రధానోద్యోగులును తలవేషముతో పటాలపు సార్జెంటతోగూడ వివిధాలంకరణములుగల ఆనగరుయొక్క వసారావైపు నడచుచుండ తుత్తారాలు మూడుసార్లు ఊదిన పిమ్మట, ఆయుధ ప్రధానోద్యోగియగు సర్ జిరాల్డ్ ఉడ్సస్ గారుగారు నార్ఫోకుడ్యూకు, మార్షల్ లార్డులతోకలిసి ప్రిన్సుఆఫ్‌వేల్సు రాజైనట్లు చదివెను.

పిమ్మట వివిధసంప్రదాయసిద్ధ అధికారులతో సహా ఊరేగింపుజరిగెను. ఈఊరేగింపు మూడుచోట్ల ఆగుటయు మూడుచోట్ల క్రొత్తరాజు ఏర్పడినట్లు ప్రకటనచదువుటయు జరిగెను.

నూతన ఎడ్వర్డుప్రభువుగారు రైలులో సంచరించుచు వెళ్లగా జనులందరు టోపీలనుతీసి తమగౌరవమును ప్రకటించిరి.

లార్డ్సుప్రమాణములు

౨౧ జనవరి సాయంకాలము ఇంగ్లాండు పార్లమెంటుకు చెందిన లార్డ్సుసభవారు, క్రొత్తరాజు ఎడ్వర్డుగారి యెదుట లార్డ్సులందరును బైబిలు క్రీస్తుమతగ్రంధము తోడుగా రాజభక్తిప్రమాణము గైకొనిరి. మొత్తము ౩౦౦ మంది గైకొనిరి.

* * * *

ప్రివీకౌన్సిలుఎదుట ఎనిమిదవ ఎడ్వర్డుప్రభువుగారిట్లు ప్రతిజ్ఞ చేసిరి.

"మాతండ్రిగారు ఇరువదియారు సంవత్సరములకుముందు ఇచ్చటనిలుచుండినపుడు, వారొక ప్రకటనమును చేసియుండిరి. వారిజీవితాశయము ఒక్కటిమాత్రమై యున్నదని ఘంటాపథముగ వెల్లడించియుండిరి. రాజ్యాంగపద్ధతిప్రకారము ప్రభుత్వమును సక్రమముగ నడుపుటయే వారిజీవితాశయమనిరి. ఈవిషయములో, నేను మాజనకుని యడుగుజాడలలో నడుచుటకు కృతనిశ్చయుండనైతిని. మాప్రజలలోనుండు సకలతరగతులకుచెందిన వారిసౌఖ్యముకొరకును, వారిశ్రేయముకొరకును మాతండ్రిగారు వారిజీవితకాలమంతయు ఎట్లు పాటుపడి సేవజేసిరో అలాగే నేనును పాటుపడసంకల్పించుకొంటిని. కష్టతమమగు పాలనాధురమును సుసువ్రగ నిర్వహించుటకై నా సామ్రాజ్యములోని ప్రజలభక్తి విశ్వాసములమీదను, ప్రేమానువ్యకములమీదను నేను ఆధారపడుచున్నాను. నాకుతోడ్పడుటకు అనుభవజనుల, పార్లమెంటుకు సామర్థ్యములమీద ఆధారపడుచున్నాను."

నిజాం ప్రభుత్వపు జరీదా

సం. ౬౭- సంచిక ౪ గురువారము ౨౦ ఇస్ఫందారు ౪౫ ఫ.

మహారాజా సర్ కిషన్ ప్రసాద బహదరు; యమనుస్సల్తనత్ సదరెఅజం కౌన్సిల్‌గారిఆజ్ఞ:—

౨౨ జనవరి ౩౬ నాటి హైద్రాబాదు రసిడెన్సీవారు హిజ్ మెజస్టి గ్రేషస్ మెజస్టిక్ ఆఫ్ ఎడ్వర్డ్ ఇంగ్లాండు—ఐర్లాండు రాజు డిఫెండర్ ఆఫ్ ఫెత్ —మరియు కైసరెహింద్ బిరుదుని ప్రకటించినారు. గనుక ఈ సమాచారమును, ప్రభువుగారి ఆజ్ఞానుసారం జనులకెరుక పరచుటకై ప్రకటింపనైనది:

సయ్యదు మహమ్మదు మెహదీ కార్యదర్శి (బాబెహుకూమతు, మహారాజ బహదరు)

సంపు. ౬౭ –సంచి. ౫ గురువారం ౨౦ ఇస్ఫందారు. ప్రభువుగారి ఇష్టానుసారం సర్ మహారాజా బహదరువారి ఆజ్ఞానుసారః—

ఇండియాప్రభుత్వమువారి ఆజ్ఞానుసారం హైద్రాబాదు రెసిడెంటు కార్యదర్శిగారు ౨౨ జనవరిన సాయంత్రము ౪½ గంటలకు రెసిడెన్సి మెట్లపై చదివివినిపించిన ప్రకటన అందరకూ తెలియుటకై ఈ క్రింద నుంచబడుచున్నది

సర్వశక్తిసంపన్నుడగు పరమేశ్వరుడు కీ॥ శే॥ పంచమజార్జి సార్వభౌముని తనసాన్నిధ్యము చేర్చుకొనెను. వీరిస్మారకము సదాతేజరిల్లుచ యుండగలదు. ఇపుడు వీరి నిర్యాణమువలన వారిరాజ్యపు కిరీటము ఇంకొక్కరి హస్తాలేక నియమానుసారం, యువరాజులగు ఎడ్వర్డు ఆల్బర్టు క్రిస్టియన్ జార్జిఅండ్రూ పాట్రిక్ డేవిడ్ యధీనమైనదికావున కీ॥ శే॥ సార్వభౌముని తర్వాత యువరాజా ఎడ్వర్డ్ ఆల్బర్ట్ క్రిస్టియన్ మాత్రమే మాలికయని మనసా వాచా కర్మణా ప్రకటన గావించుచున్నాము. హృదయ పూర్వకముగా, సదావారి శుశ్రూషచేయుటకు ఒప్పుకొనుచున్నాము. పరమేశ్వరుని కృపావిశేషమున రాజరాణి ఏండ్లకొలదిరాజ్యమేలిరి ఇపుడు అష్టమఎడ్వర్డు ఏండ్లకొలది సంతోషముతో మమ్మేలుటకు వరమ్ము ప్రసాదించుటకు పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము:—

సయ్యదు మహమ్మదు మెహది, కార్యదర్శి
[సదరెఅజం బాబెహుకూమతు]

భీమ గోకర్ణచోళులవంశవృక్షము

వ్యాసకర్త

పస్పుల కొఫూరు భరతయ్యగారు

గోలకొండపత్రిక సంపుటము ౯౦ ౧౦ వ సంచిక నెం౫౭లో ౧౧వపేజీలోని బ్రహ్మశ్రీవిద్వాన్ కంబంపాటి అప్పన్నశాస్త్రిగారి సమాధానమందలి ముఖ్యాంశ విషయమునకు ప్రత్యుత్తరముగా మనవిచేయుచున్నాను:-

మద్రాస్ ఓరియంటల్ లైబ్రరీలో బ్రౌన్ దొరగారు వ్రాసియుంచిన పూర్వపురాజవంశావళియందు ప్రథమగోకర్ణుడు, ఉదయచోడుడు సోదరులని వ్రాసియున్నాదని శ్రీయుతమానవల్లి రామకృష్ణకవిగారివలన నేను వినియున్నాను. శ్రీకవిగారీదేశమునకు పరిశోధనార్థమై ఈప్రదేశమునకు వచ్చినప్పుడు వారియొద్ద కొన్ని ఈచోళుల విషయములుండెను. నేను వారితో కొంతకాలము చర్చించి తెలిసికొనిన కారణమొకటేతువు.

ప్రథమగోకర్ణుడు వేయించిన మామిళ్లపల్లి, ఏలేశ్వరము మొదలగు తావులలోని తెలుగు శాసనములకాలమే ఉదయచోడుని కోదూరు మద్రికల్లు మొదలగు స్థలములలోని శాసనాల కాలము. ఈరెండును మిక్కిలి సమీపకాలములగుటచేతను అశాసనములందలి గోత్రనుల వంశబిరుదులు ఒకేవిధముగా చెప్పుటచేతను గోకర్ణునికి కందూరును, ఉదయచోడునికి కోదూరును స్థానములని స్పష్టముగా వివరించుటచే సోదరులని యనుచున్నారు.

దేవచోళ, కర్ణాటకచోళ — అనుశబ్దములు పైశాసనములయందే స్వచ్ఛముగా వ్రాసియున్నరు అవి క్రొత్తగా నేనుసృష్టింపలేదు. అందుదేవచోళులు, తెలుగుదేశమేలుచు నలుగడల గొప్పఖ్యాతినందుటచే తెలుగుచోళులు అను పేర పర్యాయముగా బిలుతురే గాని ఇదిశాసనములందుగానరాదు. ఈనామాటలు తమకు గందరగోళము కల్పించినను సమాహితచిత్తులై విమర్శించుపట్టుల వాకెంతమాత్రము నొప్పి కలుగదు.

మామిళ్లపల్లి సంస్కృతశాసనమునకు పండితులై వారియర్థము నెనను తమదుగ్రహించుతే మోయని శ్రీమాన్ శేషాద్రిరమణకవులు శ్రీయుత గరికిపాటి లక్ష్మీకాంతశాస్త్రిగారు వ్రాసినయర్థమును గనుగొనుడంటిని తమదిని ప్రతిపదార్థమునుచూచి సరిజేసి కొమ్మంటిని. ఇంతకే తమరేదో పొరపాటు పడుచు నితరులను కాదనుచు, మరలనన్నే నుద్ఘాటించుచున్నారు, అట్టులైన నాపరిశోధనకాలమందు చూచి వ్రాసికొనిన మామిళ్లపల్లి. భీమగోకర్ణుల శాసన మూలమునిచ్చుచు యర్థమువ్రాయుచున్నాను చిత్తగించగలరు.

శ్లో॥ ౧ శ్రియఃపుష్ణాతువోవిష్ణు
ర్వరాహాంమందరోన్నతం
భువనోత్థంభనిస్తబ్ధ
ఘ్యంబ్దంష్ట్రాకుగోపపుః
౨ తీవ్రాంశువంశతిలకః కలికాలకర్ణో
గోకర్ణఇత్యుదభవద్భువనైకవీరః
యోమిత్రమండలఅపుతపనీయుద్దే
ముక్తింగతోనఘువరాజప్మ శేకదాచిత్
౩ ఉదయభూసుదయాదిత్య
స్సత్యసంధస్సుతస్సతః
చోడఖ్యాతిమయీయస్య
మయీూఖవితీఃక్షితౌ
౪ తస్యధన్యసుతంజేవం
ధార్మికత్వంకిముచ్యతే
ప్రాప్తాయుద్దేమ్న తేర్యస్యా
మిత్రైఃపుణ్యాంపరైరివ
౫ అథతత్కన్నీనక్షత్ర
గుణప్రగుణతేజసః
భీమగోకర్ణభూపాలా
సూర్యాచంద్రావినోదితౌ
౬ నిష్పిమిత్రేమఃంధేన
సమానస్సుఖయోర్యయోః
ఏకాత్మ్యంమన్యతేలోకో
యథాపురమురద్విషః
౭ వరేంద్రఃసమదోత్ర
పూర్ణభావసమన్వితః
వింబికార్తికేమాసే
విశుద్దేద్వాదశీతథౌ
౮ కల్యామచల్యాంభీమస్తు
తుమ్మటిగ్రామగోచరాం
చూతిఘోషాగ్రహారస
ప్రహార్షప్రీతయేదదౌ
౯ మండిగంటిగ్రామభాగం
గోకర్ణస్తువితీర్ణవాన్
అవంగుళిప్రదానీయం
ద్వయమాచంద్రతారకం
౧౦ స్వదత్తాంపరదత్తాంవా
యోహరేతవసుంధరాం
సంవత్సరసహస్రాణి
శివిష్టాయాంజాయతేక్రిమిః
క్రమముగా వీనియర్థము.

౧ ప్రకాశించెడు కోరలచేభూమి నుద్ధరించినవాడు, మందరపర్వతమువలె పొడువైనవాడునగు శ్రీవిష్ణుమూర్తి ఐశ్వర్యములొసగిమమ్ము పోషించునుగాక. ౨ సూర్యవంశతిలకుడును భువనైకవీరుడును కలియుగకర్ణుడును నగు గోకర్ణుడుద్భవించెను ఎల్లప్పుడతడు యుద్ధములందు విరామములందియుండలేదు. ౩ అనంతరమతనికి సత్యసంధుడైన ఉదయాదిత్యుడను పేరుగల పుత్రుడు జన్మించెను. చోడవంశమునకుఖ్యాతిగాంచు నితనిసత్కీర్తి భూమియందంతట వ్యాపించెను. ౪ ఆగోకర్ణుని సుతుడైన ఉదయాదిత్యుని ప్రభుత్వము ధార్మికత్వము ఏమిచెప్పవలయును(అనగా చెప్పశక్యముగానిది) ౫ తరువాత కొనియాడదగిన ఆగుణగణతేజోవంతులగు భీమ గోకర్ణులను భూపాలురిరువురు సూర్యచంద్రులవలెనేబుట్టిరి. ఇందుగోకర్ణుడు అతనికి నుదయాదిత్యుడు పుట్టిరని వ్రాసినవక్రమ నాలుగు శ్లోకములవలనకేమి బాదములేదు. ఒప్పుకొనినవిషయమే. ఇకపైన శ్లోకమందు "అథ" "తత్" "సః" అనుశబ్దములు ఉదయాదిత్యునే చెప్పును గాని గోకర్ణునిగాదు తరవాత శ్లోకములంతట ఏభీమగోకర్ణులిరువురకు రించిన విషయమేయున్నది. ఉదయాదిత్యునే పీరిసహాగాపుట్టినట్లులైతే పానుగంటిశాసనములోవలె ఒకసారి త్రేతాగ్నులవలె—మూడు వేదములవలె — ధర్మార్థకామములవలెయని చెప్పకూడదా! లేదుగాన, స్పష్టముగా గోకర్ణునికి ఉదయాదిత్యుడు వానికి భీమగోకర్ణులు బుట్టిరని యర్థము తేలుచున్నది.

శ్రీయుత మానవల్లి రామకృష్ణకవిగారివద్దగల యాధారములను [శాసనచారిత్రక విషయములను] నేను చూచియున్నానుగనుక వారివి వట్టియూహలని నమ్మజాలను. చూచిన దానిని ఒప్పుకొనుటయే సత్యము. మీరదృష్టియనుకొనుచున్నాను. పానుగంటి శాసనమందు మేలాంబిక భర్త పేరేలేదుకదా. లామెభర్త గోకర్ణుడగునని తమరెట్లూహింతురు. ఏమియాధారము'గోకర్ణుడేయామెభర్త'యని యూహించి యీప్రకారము వంశవృక్షము తయారుచేసియుంచిన తమయూహ సత్యము పరిశోధించిచెప్పిన శ్రీమానవల్లి రామకృష్ణకవిగారి యూహ యసత్యమా?

రుద్రదేవుని సమకాలికులగు భీమగోకర్ణులిద్దరు యతనిసమకాలికులు తమవ్యాసమందు స్పష్టపడకనే ప్రకటించినాను. శాసనములందు గాని చరిత్రలందుగాని లేని యిద్దరుభీమగోకర్ణుల నెక్కువ సృష్టించితిరి, అట్లైన తమ సృష్టిచొప్పున చోడవంశమందు ప్రథమగోకర్ణుడు వానికి నుదయాదిత్యుడు భీమగోకర్ణులను ముగ్గురు మరల వారికి నెవరికో భీమగోకర్ణులు కలిగిరనిగదా మీరురచించిన చోడవంశవృక్షము. ఇట్లు తమ చోడవంశ వృక్షమునకు కాలశాసనములు చరిత్రములు మొదలగు నాధారములేవిగలవో తెలవిచ్చి యొప్పించుకొనుడు. ఇక నా సిద్ధాంతము పానుగంటి శాసనమున చెప్పబడిన గోకర్ణ, భీమ, ఉదయాదిత్య మేలాంబికలు కందూరు రాజధానిలోని చోళులు కారు.

మామిళ్లపల్లి శాసనములోని ప్రథమగోకర్ణ ఉదయాదిత్య భీమగోకర్ణులు కందూరి చోళులే.

మనవి॥ కందూరిచోడుల శాసనములు పెక్కు ప్రకటింపబడినవి చూపించి నావ్యాసాంశముల రుజువుపరచికొందునని ఇంతకుముందే జెల్పినాడను. ప్రియాతాది వ్యయములుభరించుకొని నా వెంటనుండి శాసనములు వ్రాసుకొని చూచి అనంతర ముఖ్యాంశ విషయము నన్నాక్షేపించినచో బాగుండును. లేనిచో మన ఇరువురకు వృథాకాలక్షేపము జేయు వ్యాసములు తెగనివి.

నమ్మకము

వ్యాపారాభివృద్ధికొక అమూల్యమైన ఆస్తి

ప్రజాసేవచేయుటలో "హిందుస్థాన్" కు కలిగిన జయమునకు ప్రజలలో దానిపైగల నమ్మకమేమూలము.

(1907) ఏండ్లక్రిందటబడి దానియొక్క

కార్యనిర్వాహకులందలి సమర్థత, న్యాయమైన వ్యవహారము, క్లెయిములు వెంటనే చెల్లించుట, ఉదారములయిన నిబంధనలు క్రొత్తక్రొత్త ప్రయత్నములు, వివేకవంతముగ భవిష్య దుపయోగార్థము డబ్బు నిలువయుంచుట, క్షేమకరములైన పెట్టుబడులు గొప్ప ఆస్తి, ఉపయోగకరమైన సేవ

ప్రజా విశ్వాసమును పుట్టించినవి.

ఈక్రిందిఅంకెలు మిమ్ములను సమాధానపెట్టగలవు.

క్రొత్త వ్యాపారము

ఈసంవత్సరము 1934—35

2 కోట్ల 50 లక్షలను మించిపోయినది.

—(*)—

వేయింటికి సంవత్సరము 1 కి బోనసు

ఎండోమెంటుమీద రు 23 పూర్తి జీవితమునకు రు 20

హిందుస్థాన్

కోఆపరేటివు ఇన్సూరెన్సు సొసయిటి, లిమిటెడ్.

HINDUSTHAN

Co-Operative Insurance society, Ltd.

హెడ్డాఫీసు: హిందూస్థాన్ బిల్డింగ్సు, కలకత్తా.

శాఖలు: బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, పాట్నా, లాహోరు, లక్నో, ఢక్కా.

పూర్తి వివరములు అగ్గయ్యరు, సెంట్రల్ బ్యాంకు బిల్డింగ్సు,

నహరా ఉస్మానీ, హైద్రాబాదు నుండి పొందవచ్చును.

భారతదేశపు ప్రధానమైన [illegible]కంపెనీ

నవీన దంతములు!

దంతవైద్యము!

మావద్ద అమెరికా దంతములు నూతన పద్ధతుల మీద సరసమైనధరకు తయారు చేయబడును. జీవితకాలమునకు గ్యారంటీ. పండ్లనొప్పులు, పుచ్చులు మొదలగు బాధలు అద్భుతముగా నివారణ చేయబడును

డాక్టర్ జెర్ ఎన్. మున్నయ్య దంతవైద్యులు

[illegible]

[illegible] హైద్రాబాదుదక్కను.

కళావంతుల సంఘము

శ్రీమతి రా. యోగ్యశీలా దేవిగారు

[illegible]

మహబూబాబాదలీ అభియోగము

[illegible]

ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షలు

[illegible] (Practical) [illegible]

రౌగన్ - ఏ - అసుల హేరాయిల్

(Bougan-E-Asula Hair Oil)

[illegible]

వెల సీసాకు రూ 1-4-0

[illegible] కంపెనీ, [illegible], హైదరాబాదు(దక్షిణ)

[illegible]

నేడే ఒకసెట్టుకొని ఆనందింపుడు!!

ప్రమీలా-అర్జున

6 రికార్డులసెట్టు వెల రూ 15 13-8-0

సీతాపహరణము

లేక

పంచవటి

4 రికార్డులసెట్టు వెల 9-0-0

ఇవిగాక యింకను, అన్నివిధములగు రికార్డులు, అన్నిసంగీత వాద్యములకు [illegible]

కాళిదాసు బి. ప్రోహిత్, సర్కారిక్కారు కంపెనిసోల్ ఏజంటు

[illegible], హైదరాబాదు-దక్కన్

[illegible]

వెల [illegible] రూ 1-0-0

[illegible] 0-0-0

[illegible]

వెల 4-0-0

[illegible] హైదరాబాదు దక్కన్.

చాకరేట్లు చక్కనిపని

మదరాసునగరములోహాపటోను

లైను, రంగుబ్లాకులు - రబ్బరుస్టాంపులు, లెక్కసీళ్లకు పేరొందిన

పరిశ్రమాలయము రవిప్రాసెస్

కేటలాగు ఉచితము 7/34. ఆదియప్పనాయకవీధి సాహుకారిపేట, మదరాసు.

ఆయుర్వేదము

[illegible]

౧. విద్యాప్రచారము.
౨. ఆయుర్వేద శాస్త్రప్రచారము.
౩. ప్రచార.

[illegible]

(౨)ఆ.భా.ఆయుర్వేదాయుర్వేద సంఘ శాఖ, హైదరాబాదు

[illegible]

(A. B. C.)

[illegible]

(Testmonial) [illegible]

[illegible]

సికింద్రాబాదు	}	డాక్టరు ఎ. బి. ఎ. ఆచార్య ఎ. వి. ఎ వి. ఆయుర్వేద వైద్యుడు
౧౩-౪-౧౯౩౫.	}	డాక్టరు పి.వి. [illegible]

ఆవేదన

[illegible]

రష్యా సైన్యముల రెండింతలు పెంచుట

[illegible]

ది వీనస్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, ఢిల్లీ.

బ్రాంచి ఆఫీసు—సికింద్రాబాదు

(స్థాపితము 1920)

[illegible]

జి. పి. రావు,

The Venus Assurance Co., Ltd.
DELHI.

బ్రాంచి ఆఫీసు: [illegible], సికింద్రాబాదు

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్

హైదరాబాదు, సికింద్రాబాదు.

[illegible]

ఇ. థామస్

ఆర్. ఆర్. గోపాల్

మీకు తెలియునా?

[illegible]

టెలిఫోను నెం 731 — టెలిఫోను నెం 576

ఒరియంటల్ క్లాసికల్ టాకీసు వారి

భక్త కబీరు

[illegible]

[illegible]	కబీరు
[illegible]	[illegible]
[illegible]	[illegible]

[illegible]

R. C. A. [illegible]

For Booking apply to:

India Commercial Syndicate
47 Ezra Street, Calcutta

సెంట్రల్ బ్యాంకువారి లాభములు

౧౯౩౫ వ సం॥రపు లెక్కలు

హైదరాబాదు (దక్కన్) నగరమందలి సెంట్రల్ బ్యాంకుయొక్క ఏజంటుగారు పై ఆదాయవ్యయములను తెలియజేసినారు ౧౯౩౫ వ సం॥ము యొక్క అంతపునిలవతో కలిపి ౧౯౩౫లో వచ్చిన లాభము మొత్తము రూ. ౨౪౦౦౬౮౩-౯-౩ లు. ఇందులో రూ. ౫౧౬౭౨౪-౧౩-౯లు గతసంవత్సరపు నిలవ. ఈ మొత్తము లాభమునుండి (౧) రూ. ౫౦౪౩౯౬-౦-౦ లు ౩౦ జూను ౧౯౩౫ తో అంతమగు అర్ధ సంవత్సరమునకుగాను నూరు రూపాయలవాటా ౧కి రూ. ౬-౪ వంతున డివిడెండు (వాటాదారుల కిచ్చులాభము) పంచిపెట్టుటకును, (౨) రూ. ౫౦౦౦౦౦-౦-౦లు క్రిందటి బాలెన్సుషీటు (ఆదాయమునుండి వ్యయముపోను మిగులు చూపుటకు వివరముగా తెల్పబడిన లెక్కలపత్రము)లో సందేహాస్పదములైన అప్పులని చూపబడినవాటికై ప్రత్యేకించుటకును, (౩) రూ. ౨౦౦౦౦౦-౦-౦లు భూములు భవనములకొరకై ఏర్పరచబడిన నిధిలోచేర్చుటకును, (౪) రూ. ౫౦౦౦౦-౦-౦ లు ఇన్ కంటాక్సు (ఆదాయపుపన్ను) సూపర్ టాక్సులకు ప్రత్యేకించుటకును — డైరెక్టర్లచే నిర్ణయించబడెను.

ఈ మొత్తము రూ. ౧౨౫౪౮౩౯౬ లుపోను మిగత రూ. ౧౨౪౬౨౪౭-౯-౩ ల నుండి (౧) రూ. ౫౦౪౩౯౬లను ౩౧ డిసెంబరు ౧౯౩౫తో అంతమగు అర్ధ సంవత్సరమునకు నూటికి ౬-౪ వంతున వాటాలపై వాటాదారులకు లాభములను చెల్లించుటకును, (౨) రూ. ౪౩౬౨౪౬ లను ఈ సెంట్రల్ బ్యాంకు రజతోత్సవసందర్భమున నూటికి ౨ వంతున వాటాలపై ప్రత్యేకలాభమును వాటాదారుల చెల్లించుటకును, (౩) రూ. ౪౦౫౫౭౭-౯-౩లు రాబోవు సంవత్సరమునకు యీసంవత్సరపు నిలవగా చేర్చుటకును డైరెక్టరులు తలపెట్టుచున్నారు.

ఆంధ్రసారస్వత పరిషత్కార్యసభ

౧౯౩౬ జనవరి ౯ వ తేది మధ్యాహ్నము పై పరిషత్కార్యాలయమున కార్యనిర్వాహక సభకూడెను. మచిలీపట్టణ వాస్తవ్యులగు శిష్టా నృసింహశాస్త్రికి "శ్రీమన్మహోపాధ్యాయ" బిరుదము, బెజవాడలోని చిలకలపూడి వెంకటేశ్వరశాస్త్రికి "గాయకరత్న" బిరుదము, ప్రస్తుతము సికింద్రాబాదులోనుండు ప్రభాకర ఉమామహేశ్వర పండితులకు "ధర్మోపన్యాస కేసరి" బిరుదమును, వఝ్ఝల చిన సీతారామస్వామిగారికి "వ్యాకరణాచార్య" బిరుదమును, ఓపగోలు తాలూకావాసియగు ప్రయాగ సంగమేశ్వరశాస్త్రికి "హరికథాకేసరి" బిరుదమును ఒసగబడెను

క్రొత్త కార్యనిర్వాహకసభ ఎన్నుకొనబడెను

కాంగ్రెసు ఖైదీల విడుదలకై ఆంగ్లేయుల యత్నము

ఇంగ్లండులో భారత దేశముయెడ మైత్రిని ప్రకటించు ఆంగ్లేయులు ఫెన్నర్ బ్రాక్వే మార్క్సు మొదలగు ప్రముఖులు యిండియాలో కాంగ్రెసు ఖైదీలను విచారణచేయకయే జైళ్లలో నుంచబడినవారిని కూడ విడుదలచేయించుటకై తమ పలుకుబడినంతయూ వినియోగించగలరనియు, లండనులోని కాంగ్రెసుకూడ వీరితోకలిసి ఆందోళనచేయుననియు తెలియుచున్నది

కపుర్తల రైతుల ఉపవాసము

కపుర్తల సంస్థానములో భూమిపన్ను తెక్కువగానున్నదనియు, వాటిని తాము కట్టలేమనియు నిమ్మప్రభువుగారు గ్రహించునట్లు చేయుటకై అక్కడి రైతులు ఈజనవరి ౧౦వ తేదినుండి ఉపవాసము చేయుచుండిరి. ఈసంగతిని ఫగ్వారాతహసీలు జమీందార్లలీగు కార్యదర్శియగు శుకదేవసింగు మహారాజాగారికి తెలిపెను. అందుకై అతను ఫగ్వారా పోలీసులచే అరెస్టు చేయబడి రెండురోజులు కొత్వాలిలో నుంచబడి పిమ్మట కపుర్తలకు కొంపోబడి అచట బెదరించి వదలిపెట్టబడిరి.

భావల్పూరులో హిందువుల కష్టములు

భావల్పూరు సంస్థానములో హిందువులయెడ సానుభూతికై ముల్తాను హిందువులు అర్ధరోజు హర్తాల్ చేసిరి. ప్రచండమైన జనము ముఖ్యవీధులన్నిటిగుండా ఊరేగింపుతోపోయి తుదకు ఒక బహిరంగసభ జరిపెను. హిందూ సభవారు దీనిని ఏర్పాటుచేయించిరి. ఆ సంస్థానములో గౌరవముగల హిందూనాయకులను చేసిన తప్పునుగూర్చి న్యాయవిచారణ లేకయే పరదేశములకంపుటయు మున్నగు చర్యలను నిరసించునట్టి తీర్మానములు చేయబడెను. ఈ విషయములో అసంస్థానపాలకులకు నవాబుగారివి జోక్యముకల్పించుకోవలసినదని ఒక తీర్మానముకోరెను, ఇంకొకటి ఇండియా ప్రభుత్వము వారిందు జోక్యముకల్పించుకొని న్యాయమొసంగవలెనని కోరెను.

లండను కాంగ్రెసు పేరు మార్పు

ఇదివరలో లండనులోని భారతీయులు ఆయింగ్లాండు దేశములో కాంగ్రెసు ఆదర్శము లను సాధించునుద్దేశ్యముతోనే "భారతజాతీయ కాంగ్రెసు" అనుపేరుతో నొకసంస్థనేర్పరచి, దానిని యిండియాలోని కాంగ్రెసు సంస్థకు శాఖగా అనుమతించగోరిరి. ఇండియాలోని అఖిలభారత కాంగ్రెసు కమిటీవారు ఆపేరుమార్పుచో శాఖగా అంగీకరించెదమనిరి. అందుపైనిపుడు "కాంగ్రెసు సహాయకుల సమితి" అనుపేరుమార్చి ఇండియాలోని కాంగ్రెసుసంస్థకు శాఖగా నంగీకరించవలెనని ప్రార్థించుచున్నారు. ఈలండను సంస్థ సంపూర్ణస్వాతంత్ర్య దినస్మరణోత్సవమును (జనవరి ౨౬) జరుపగలదు.

ఆంధ్రరాష్ట్రీయ యువజనసభ

౧౯ జనవరిరోజు విడుదవోలులో స్థానిక ఆంధ్రయువజనసంఘపు మహాసభ కృష్ణ తాడిమేటి సోటుంబశాస్త్రి అధ్యక్షతను జరిగినది. ౨౬ జనవరికాకినాడలో కాబోవుఆంధ్రరాష్ట్ర యువజనసభకు అధ్యక్షులును ప్రతినిధులును ఎన్నుకొనబడిరి

రయితుసంఘస్థాపనాలు

అఖిలభారత రయితుమహాసభవారు, కర్షకసంఘము లేని రాష్ట్రములలో, ఏర్పరుచుటకై తీర్మానించుకొనినారు. శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ కర్నాటక కేరళ,తమిళనాడు రాష్ట్రములలో పర్యటనముగావించుచు సంయుక్తరాష్ట్రము బిహారు ఉత్కళములలో ఇదివరకే సంఘములున్నవిగాన అహ్వాననివేదికలు లక్నోలో జరుగబోవు రయితుమహాసభవారికి పంపకోరబడుచున్నవి

ఆంధ్రరాష్ట్రీయ సభయాగుట

ఆంధ్రరాష్ట్రీయమహాసభ జనవరి ౨౬-౨౭ తేదీలలో జరుగునట్లు ప్రకటింపబడియుండెను గాని అధ్యక్షులగు శ్రీయుతులు కట్టమంచిరామలింగారెడ్డిగారు అస్వస్థతగానుండుటచే తేదీని మార్చుటకువారు తంతికొట్టిరి. ఆక్షేపకారము ఆపబడి ఫిబ్రవరి ౯వ తేదిన జరుపుటకునిశ్చయింపబడినది.

మహిళామహాసభ

జనవరి ౨౫వ తేదినజరుగనుండి కొన్ని కారణాంతరములవల్ల ఆపబడినది తేదీలనిర్ణయము ముందుజరిగి ప్రకటింపబడును

రష్యావీరుని వార్షికదినోత్సవము

మద్రాసులోని ఈ కింది సంఘములవారు రష్యాస్వాతంత్ర్య మూర్తియగు లెనిన్ ౧౨వ వార్షికదినోత్సవము ౨౧ జనవరిరోజు అతివైభవముగాజరిపిరి లెనిన్‌గారి జీవితము-వారిసందేశములగూర్చి ఉపన్యాసము లివ్వబడెను. మద్రాసుకాంగ్రెసు సోషలిస్టుపార్టి-మద్రాసు యువకసంఘము-కార్మిక రక్షణసంఘము-ముద్రణాలయ పనివాండ్లసంఘము-ట్రాంబండ్లపనివాండ్రసంఘం.

ఇరాకు భారతీయుల పరిస్థితులు మారనుండుట

ఇరాకులోనుండి భారతీయులు తిరిమివేయబడుచున్నారని యిదివరలోవచ్చినవార్త భారతదేశములో కొంత అలజడి కలిగించియుండెనుగదా ఇపుడు ఇరాకువారి విషయములో యిండియాలోఎట్టినిర్బంధములుగాని లేనందున ఇరాకులో భారతీయులకును ఎట్టి నిర్బంధములుగాని లేకుండచేయబడునని అధికారులు చెప్పుచున్నారు

స్టేటు కౌన్సిల్ సభ

భారతశాసనసభలో రెండవసభయగు స్టేట్ కౌన్సిలుయొక్క చలికాలపు సమావేశము ఫిబ్రవరి ౧౭వ తేదినుండి జరుగును

బొంబాయిమిల్లుల యజమానుల సంఘపుకమిటీ

కీనిలో ౧౯౩౬ వ సంవత్సరమునకు వి. యన్. చందావర్కర్ గారు అధ్యక్షులుగా నుందురు.

ఆంధ్రాయుర్వేద సమ్మేళనము

౩-౧-౩౬ సాయంకాలము విజయనగరములో ఆంధ్ర ఆయుర్వేద సమ్మేళనప్రదర్శనము జరిగెను పలువురు ఓషధులనుగూర్చియు, ఆయుర్వేద పురోభివృద్ధినిగూర్చియు, ప్రాచ్యము వైద్య సమ్మేళనమునుగూర్చియు ఉపన్యాసములొసగబడెను. ఈ సమ్మేళనములో గావింపబడిన తీర్మానములలో "ఆయుర్వేదాభివృద్ధియను పేరుతో ఆశ్రమ విద్యార్థులను ఎంచి పట్టములు ఒసంగుచు, ఆయుర్వేద ధ్వంసమును గావించుచున్న ఆశ్రమసంస్థలను" గర్హించు తీర్మానమొకటి, ఒక తీర్మానము ఆంధ్రవైద్యమందలి కమ్యూనిస్టు ... సందు సమితుల అధ్యక్షులకుగాని కార్యదర్శులకుగాని సమితియొక్క స్థాయిసంఘములో సభ్యత్వము నిచ్చుచున్నది. మాతనసంవత్సర కార్యనిర్వాహక వర్గమునకు వైద్యవిద్వాన్ నారాయణమూర్తి పంతులుగారు అధ్యక్షులును, కవిరాజా కంభరి సూర్యనారాయణ... గారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి. మరల కార్యస్థానము విజయనగరమునకు మార్చబడెను. "మద్రాసు సెంట్రల్‌బోర్డు ఆపు... సభ"వారు ఆయుర్వేదాచార్య మున్నగు... త్తమపరీక్షలందుతీరులైన అభ్యాసకులకు ... గతియు, వారిక్రింద శిక్షణముపొందిన ఎల్... ఏం లకు ఏ తరగతిని యిచ్చుట ఆశ్రమ... దము, బి తరగతిలో చేరదగిన వైద్య... గూడ ఏ. తరగతివారికున్న హక్కులనే ... గా స్థానిక స్వపరిపాలన సంస్థలలో ఉద్యోగముల కర్హతలియ్యవలసినదనియు ... ట రెండు తీర్మానములు సూచించుచున్నవి.

జుబిలిపు శేషాలు

ప్రభువుగారి రజతోత్సవపు తాత్కాలిక కార్యక్రమము తయారుచేయబడినది ... ప్రారంభమున ప్రభువుగారు రాజకీయతో ... గుకుదు. వివిధప్రదర్శనములు జరుగును ... ము తైన వివరపత్రములను ... సిద్ధమయమముతో లాభముపొందుచు, ప్రభువు బాబ్యాంగ సంస్కారములను పెట్టనుద్దేశ్యము... సువెలిబుచ్చెదరని తెలియుచున్నది. ... పత్రికాకార్యాలయము, ...[illegible]... యము చేయుటు, శాసనసభను [illegible] వేదముస్నగునవి ప్రకటింపబడునని తెలియుచున్నది

ఇదేసందర్భమున నాటిలోనే పేటనుండేవారలకు భోజనవిహారములకు ప్రత్యేకిటులు చేయబడుచున్నవి.

మ. ఘ. వ. నిజాంస్టేటు రైల్వే

ప్రకటన

చౌకరిటర్ను టిక్కెట్లు

మహాశివరాత్రి వుత్సవము—1936

1936 ఫిబ్రవరి 21 వ తేదిన వచ్చు మహాశివరాత్రి వుత్సవమునకై ఈ రైల్వేలోని అన్ని స్టేషనులనుండి పర్లి, నైజామాబాదు, వేలతాబాదు, కొడ్లసెనకు లకు 1936 ఫిబ్రవరి 19 వ తేదినుండి 1936, ఫిబ్రవరి 21 వ తేదివరకు, రెండురోజులందును, 3 వ తరగతి చౌకరిటర్ను టిక్కెట్లు యివ్వబడును. ఈటిక్కెట్లు ఒక్క తడనప్రయాణమునకగు ఛార్జికే పోనురాను ఉపయోగపడునట్లు యివ్వబడును.

ఈ చౌకటిక్కెట్లు తీసుకొన్నవారు 1936 ఫిబ్రవరి 24 వ తేదిలోగా తిరుగుప్రయాణము పూర్తిచేయవలెను

3 ఏండ్లపై బడి 12 ఏండ్లలోపు వయసుగల పసివారలకు పెద్దవారికగు ఛార్జిలలో సగముఛార్జి చేయబడును.

ఆటిక్కెట్లు తీసుకొనినవారు మధ్య ఎక్కడను దిగకూడదు.

ఎట్టి పరిస్థితులలోగాని టిక్కెట్లుఖరీదు వాపసు యివ్వబడదు.

సికింద్రాబాదు
18-1-1936　　చీఫు కమర్షియల్ మేనేజరు
(ఆజ్ఞవలన)

గుల్బర్గా:—

న్యాయవాదసంఘపు కోరిక ఫలించినది

గుల్బర్గా (సుబాకేంద్రము) లోని న్యాయస్థానములలో మధ్యాహ్నము ఒకగంట విశ్రామముండును. కాని ఆవిశ్రామసమయము అన్నిచోట్లలో ఒకేసమయమున నేర్పడకుండుటచే న్యాయవాదులకు కష్టముగానున్నదని, అబులమానివేసి అన్ని న్యాయస్థానములలో విశ్రామసమయము ఒకటేయే యుండవలయునని స్థానికన్యాయవాదసంఘమువారు కోరగా ౧౩ ఇస్ఫందారునుండి అప్రకారమే అమలు జరుగుచున్నది.

చప్రాసీ మెట్రిక్యులేట్లు

గుల్బర్గా, పురపాలక సంఘములో కొన్ని కొలువు నియామకములు జరిగినవి. అందు మెట్రిక్ పరీక్షలో నుత్తీర్ణులైనవారు కొందరుచప్రాసీలుగా నియమింపబడిరి.

వరంగలు:—

ఇంజనుక్రింద రెండుమరణములు

ఖాజీపేటనుంచి వరంగల్లుకు [illegible] ఇంజను వచ్చుచుండెను. [illegible] బొందవాకనదిపై వంతెన పైకివచ్చుసరికి, దూరప్రదేశమునుండి వచ్చుచున్న ఇద్దరుగొల్లలు వంతెనపై నడచుచుండిరి. ఇంజను డీకొనుటతో వారు గొల్లలుక్రిందపడి ప్రాణము విడిచిరి. రైల్వేపోలీసు పంచునామా చేసిన పిదప శవములు ఆచటినుండి తీసివేయబడెను.

ప్లేగుకేసులు

మశెవాడాలోని ఒకఇంటిలో ఎలుకపడెను. ఆగ్నిషైల్యపరీక్షలో ప్లేగుతగిలినదని నిర్ణయింపబడెను.

రంగషాహివాడలోగూడ మూషికములు పడెను. ఇండ్లువిడుచుట, టీకాలువేయుట జరుగుచున్నది.

మద్రాస్ రంగూన్ టపావిమానము

ఇవిమానము ఫిబ్రవరి ౧౯౩౬ నుండి నడపుటఆపివేయబడెను. అందుచే ముఖ్యముగా [illegible] [illegible]నవ్య వర్తకులకు చాలకష్టముకలిగెను. అందుచే దానిని ఆపివేయక ౧౯౩౬ మార్చి ౩౧వ తారీఖువరకు నడుపవలెనని ఇండియా ప్రభుత్వమువారిని కోరినట్టి ఒకతీర్మానమును కొద్దికాలములో సమావేశము కానున్న భారతశాసనసభలో ప్రతిపాదించుటకు రావుబహదూర్ యం. సి. రాజాగారు నోటీసిచ్చియున్నారు.

[illegible]పాపువారి కష్టములు

[illegible]లోనుండు బ్రిటిషులెగేషన్ కార్యదర్శియగు సర్ ఏరిక్ టీచ్‌మన్‌గారు సింకియాంగ్ [illegible]లను తెలియజేయు నివేదిక వ్రాయుచున్నారు. ఇదిభారతీయ వర్తకులకు [illegible]పయోగించవచ్చును. [illegible]పాపువారి [illegible]నిన ప్యాసుపోర్టు విషయములో యుం[illegible] [illegible]డియున్న చిక్కులను తీసివేయవలెనని ఇండియా ప్రభుత్వమువారు కోరగా [illegible]ప్రభుత్వమువారు ౧౦ డాలర్లప్యాసుపోర్టు (రూ ౨౫) ఛార్జీలను తీసివేసిరి. ఇప్పుడుపై [illegible] భారతీయులు కలకత్తాలోనుండు [illegible] కన్సలువద్ద ప్యాసుపోర్టు పొందవచ్చును.

లక్నో కాంగ్రెసు మహాసభ తేదుల మార్పులు

ఇదివరలో బొంబాయిలో కాంగ్రెసువర్కింగుకమిటీవారు లక్నోకాంగ్రెసు మహాసభ మార్చి ౨౭, ౨౮, ౨౯ వ తారీఖులలో జరుగవలెననియు విషయనిర్ణయసభయు జరుగవలెననియు నిర్ణయించియుండిరి. కాని ఆయుత్తర్వుతో ఆతారీఖులను మార్చవలెనని ఆనేకులుకోరుటవలన, అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాదుగారు వర్కింగు కమిటీసభ్యులతో నాలోచించి ఏప్రిల్ ౭,౮ తారీఖులలో వర్కింగుకమిటీయున్ను, అదేనెల ౯,౧౦,౧౧ తారీఖులలో విషయనిర్ణయసభయు, ఏప్రిల్ ౧౨,౧౩ తారీఖులలోను అవసరమైనచో ౧౪వ తారీఖులోను కాంగ్రెసుమహాసభయున్ను జరుగునట్లు మార్పులను ప్రకటించినారు. ఈసమయములో కాంగ్రెసు జరుపుటవలన ఆ జనికిపోవువారికి ఈస్టరు సెలవులలో కొరకు త[illegible]ప్పదులు [illegible] లాభకరమగుటయేగాక, జాతీయవారములోనే మహాసభజరిగినట్లగును. ఇందుచే ఉత్సాహమతిశయించును. కాంగ్రెసులక్నోలో జరుగుసమయములో దేశమందంతటను జాతీయవారము జరుగుచుండును. మరియు లక్నోకాంగ్రెసులో అధ్యక్షులౌదురని జవహర్లాలుగారు [illegible] యున్నారు. కాని అదిమార్చిలోనే జరుగుచో జవహర్లాలుగారి భార్యగారిస్థితి యింతక్కువ కాలములోనే అనుకూలమైన మార్పుచూపకపోవచ్చును. ఏప్రిల్ కైనచో జవహర్లాలుగారు వచ్చిచేరగలరని కొంతనమ్మకము. కాని ఆహ్వానసంఘమువారు ఈమార్పునకు యెంతమాత్రము అనుకూలురుగ లేరు.

సహకార మితవ్యయ మహిళాసంఘసభ

[illegible] సంస్థానములోని సహకార [illegible] [illegible] కమిటీవారు కొన్ని సలహాలనొసంగిరి. సహకార మితవ్యయ మహిళాసంఘ మొకటి యేర్పడవలెనని వీరు సూచించిరి. ఈవర్ష [illegible] వసంతపురము న జరిగిన అఖిలభారత మహిళా సమావేశ మిందులకు ప్రోత్సాహ మొసంగెను. [illegible] సహకార మితవ్యయ మహిళాసంఘము [illegible] ఓంచిరి. ఈ సంఘము స్త్రీల ఆర్థిక[illegible] [illegible]డును. గృహకర్తృత్వములలో [illegible] [illegible] [illegible] [illegible]ను.

[illegible] ప్రస్తుత సమావేశము జనవరి ౧౯ న [illegible].

[illegible]

[illegible] [illegible] [illegible]

[illegible] విచారణ

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ వారేర్పరచిన [illegible] విచారణసంఘము రెండుశాఖలుగా [illegible] ఒకనెలలో పర్యటనము ప్రారంభించును. ఈపర్యటనము వారమురోజులలో, ముగించుకొని మద్రాసులోని విద్యాశాఖమంత్రి గౌరవనీయులతో ౩౦ లక్షల దక్షిణాంధ్రుల భాషాస్థితినివిన్నవింతురు. రెండురోజులలో వారిపోషణ చేయగలరు. ఆర్థిక, రాజకీయ, విద్యారాజకీయములలో వారిలో ఆంధ్రులస్థితిని విచారించెదరు.

కళాశాలవిద్యార్థినుల ఆత్మహత్యలు

క్వీన్ మేరీ కాలేజిలాహోరులో ౨౩ జనవరిరోజు రెండుఆత్మహత్యలు జరిగినవి. కళాశాల వసతిగృహములో ఇద్దరుమహమ్మదీయ యువతులు తమతమ పడకలపై ప్రాణరహితులై పడియుండిరి. అక్కడచిక్కిన ఉత్తరమువలన వారికి జీవితము భారమైనందున ఆత్మహత్యగావించుకొనిరని తేటపడినది.

పరుగెడు మోటారులో గాలినింపుటకు భారతీయుడు కనిపెట్టెను

ఒకారసు హిందువిశ్వవిద్యాపీఠపు విద్యార్థి శ్రీయుత గణేశసింగుగారు పరుగెత్తుమోటారులో గాలినింపుటకు యంత్రమును కనిపెట్టినారు. ఈయంత్రమును, మోటారుఇంజను సహాయమున మోటారు పయ్యలలో గాలినింపగలదు. ట్యూబులు పంక్చరైనను ఈయంత్ర సహాయమున గాలినిండుచుండ వేగముతగ్గకుండా మోటారుపోగలదు. ఇదిప్రత్యేకముగా చూపెట్టబడినది.

ప్రజల ఆందోళనచే పన్నులు రద్దగుట

మహికాంత ఏజన్సీయందలి వాలసేన తాలూకాదారు క్రొత్త ఎగుమతి దిగుమతిపన్నులను విధింపనిర్ణయించి యుండెనని పాఠకులెరుగుదురు. ఈ పన్నులను విధించుచో పన్నులనిరాకరణమునకు గడంగెదమనిచెప్పి ప్రజలు తీవ్రముగ ఆందోళనము ప్రారంభించి యుండిరి. ఇప్పుడు తాలూకాదారు ఈ క్రొత్తపన్నులను రద్దుచేసెననియు చాలామంది నాయకులపై దేశాంతరవాస శిక్షలుగూడ రద్దుచేయబడెననియు తెలియుచున్నది.

రూ2500 లు తిరిగివచ్చును

రూ 13-8-0 లకే

తరుణ్ బాండులు

ఇవి తరుణ్ అష్యూరెన్సు కంపెనీ చేజారీచేయబడును. ఏజంట్లు కావలయును.

చీఫు ఆర్గనైజరు,

కర్నాటక్ పెయింటింగు వర్క్సు

మురీధరబాగు,

హైదరాబాదు-దక్కన్

ZANDU Pharmaceutical

W Ltorksd., P. O. Box 5513 Bombay

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై

అఖిలభారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానింప. జేసిన. అన్నిరకముల ఔషధములు. గొప్పగా యంత్రములచేత సిద్ధపరుపబడుచున్న ఈ ఔషధములు భారతదేశమందంతటను బహుళముగా వాడబడుచున్నవి.

ద్రాక్షాసవము

నరములకు బలమిచ్చు రుచిగలపానీయము. శ్వాసకోసములకు బలమిచ్చు [illegible], ఆయాసము, మలబద్ధము తొలగించును. త్రాగుడు మొక్క అలవాటును తొలగించును.

౧౪ పౌ [illegible] రు ౨—౦—౦

౧ పౌ [illegible] రు ౧—౯—౦

౪ పౌ బి.జి. రు ౦—౧౪—౦



మలేరియా మిక్స్చర్

[illegible] [illegible] [illegible] వినాశిని. కడుపులో జ్వరబిళ్లలను పోగొట్టును. (వ్రాసియిచ్చుటకు గుణమిచ్చగలదని గ్యారంటీ నిచ్చును.)



౧ బుడ్డి బి. జి. ౦—౧౩—౦

వి. పి. ఛార్జీలు ప్రత్యేకము.

కేసరీజీవన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షము వీర్యము నుపుష్టిపరచి బలము, ఉత్సాహము నిచ్చుగలుగజేయును. పథ్యము లేనిమందు. క్షయ మొదలగువ్యాధులకు అద్భుత నివారిణి.

౧ పౌను బి.జి.రు. ౫—౦—౦; ౪ పౌను బి.జి. రు. ౨—౧౨—౦;

౦|౦ పౌను బి. జి. రు: ౧—౯—౦

సోల్ ఏజంట్లు—డి. జె. పారెఖ్ అండ్ కో

జుమ్మామసీదువద్ద, సికింద్రాబాదు (దక్కన్)

బ్రాంచి—డి. జే పారెఖ్ అండుకో.

సుల్తానుబజారు, హైదరాబాదు-దక్కన్

ఆంధ్ర ఇన్షూరెన్సు కంపెనీ (లిమిటెడ్)

హెడ్ ఆఫీసు: మచిలీపట్నము

స్థాపితము 1925

గమనింపుడు — గమనింపుడు

వయస్సుకు మించిన అభివృద్ధి

సాలీనా ఆదాయము	సుమారు	5,00,000
భీమానిధి	”	11,50,000
అమలులో నున్న వ్యాపారము	”	1,00,00,000

దినదినాభివృద్ధి గాంచుచున్న ఈసంస్థలోనే
మీ జీవితములను వెంటనే భీమా చేయుడు.

వివరములకు

జి. జగన్నాథం
చీఫ్ ఏజంటు, నిజాంరాష్ట్రము,
నెం. 3 జీరా సికింద్రాబాద్



యర్రమిల్లి మంగయ్య, బి. ఏ., బి. ఎల్.
కార్యదర్శి.



మనోహర టాకీసు

రెల్వేస్టేషను సమీపమున శికింద్రాబాదు

ది ౩౦ జనవరి
౧౯౩౬ నుండి
మొదలు

వేల్ పిక్చర్సువారి

శ్రీ కృష్ణ లీల

ఇంతవరకు తెలుగుమాట్లాడు ఫిలిము లన్నిటిలోను గొప్పది.
రెండు గొప్ప తెలుగుఫిలుములగు "సావిత్రి*", "లవకుశ*" లలోని ప్రధాన నటీనటులను గొప్ప
ఖ్యాతిచెందినయితర ఆంధ్ర నటీనటులతో చేర్చి తీసిన ఫిలిం.

ఇందలి ప్రధాన పాత్రలు:—
ఇంకా పేరెన్నికగనినవారెంతమంది యింతకుముందెన్నడును ఒక్కఫిలింలోనైనా నటించలేదు.

(1) * వేమూరు గగ్గయ్య ("సావిత్రి*" లోని కథానాయకుడు)
(2) * మిస్ రామతిలకం ("సావిత్రి*" లోని కథానాయిక)
(3) * సి. సుబ్బారావు ("లవకుశ*" లోని రాముడు)
(4) * మిస్. శ్రీరంజని ("లవకుశ*" లోని సీత)
(5) * పి. సత్యనారాయణ
(6) * మాష్టర్ సుబ్బారావు (5 సంవత్సరముల నటకుడు)
(7) * రాజేశ్వరరావు

[illegible] లో [illegible] రాని
మహాత్మ్యగర్భిత తెలుగు టాకీ- మైమరపించు
మనోహర సంగీతము - మనసు కదలించు మనోజ్ఞ
ఘట్టములు - [illegible] పొట్టచెక్కలు చేయు తంత్రములు-
[illegible] సెట్టింగులు-కడుపుబ్బనవ్వించు హాస్యములు- బహు లాదృతనమైన [illegible]
[illegible] భ్రాంతిపరచు ఫిలిము- మధురగానము
[illegible] నిమ్ము మైమరపించుఫిలిము- [illegible]
మహాభాగ్యము, మిమ్ము నిర్వింపించి ఆనందపు
[illegible] చేయు ఫిలిము- మహాత్మ్యపూరిత చిత్రము. శ్రీకృష్ణలీలలు-నిరీక్షింపుడు! దర్శించి ఆనందింపుడు. ఆశాభంగము కందకుడు!!

ఆంధ్రులకు

౨౦ లక్షల నిజాం రాష్ట్రాంధ్రుల అభివృద్ధికి ముఖ్యసాధనము గోలకొండ పత్రికా పోషణము.

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizams Dominions.

వర్తకులకు

నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీవర్తకవృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము.

Vol. 10. | Monday 27—1—1936 | No. 72

జార్జి చక్రవర్తిగారి మరణమునకై నిజాం రాష్ట్రములో విషాదప్రకటన

జార్జిసార్వభౌముని మరణముచే ఆగినకార్యక్రమములు

౨౦ ఇస్ఫందారునాడు పురపాలకసంఘపు ప్రత్యేకసభ జరుగనుండెను. జార్జిగారిమరణమువలన నిలిపివేయబడెను.

౨౮ ఇస్ఫందారుతోటి జరుగనున్న తోట తోట్ల ప్రదర్శనముకూడ చక్రవర్తిగారి మరణమువల్లనే ఈసంవత్సరమునకై నిలిపివేయబడెను.

హిందువులవిషాదము

హిందువులపక్షమున ౨౪ జనవరి సాయంత్రము ౬ గంటలకు కాచిగూడ రామమందిరములో జార్జిసార్వభౌముని ఆత్మశాంతికై ప్రార్థనలు జరిగినవి.

సనాతనధర్మసభవారి విషాదము

హైదరాబాదులో ౧౭ ఇస్ఫందారునాడు సర్ ముకుందదాసుగారి అధ్యక్షతన, శ్రీసనాతనధర్మసభ హైదరాబాదుపక్షమున జార్జిసార్వభౌముని నిర్యాణముపై విషాదసభజరిగినది. అందు ఈక్రిందితీర్మానము అంగీకరింపబడి తంతిద్వారా రెసిడెంటుగారికి పంపబడినది.

"పంచమజార్జి సార్వభౌముని నిర్యాణముపై హైదరాబాదు సనాతనులకు అత్యంతసంతాపవిచారములు కలిగినవి. వికీర్తికాయుల ఆత్మకు శాంతికూర్చుటకై పరమేశ్వరుని ప్రార్థించుచున్నారు."

అహమదియా సంఘవిషాదము

అహమదియా జిబిలీహాలు [అఫ్జల్‌గంజ్]లో ౨౫ జూమనా అహమదియావారిపక్షమున విషాదసభజరిగినది. అందు జార్జిసార్వభౌముని నిర్యాణముపై విషాదమును సూచించుతీర్మానము. తాసంపబడి రాజప్రతినిధి. రెసిడెంటుగారలకు పంపబడెను. ఒక ప్రతి మనప్రభుత్వపు రాజకీయ శాఖకుగూడా పంపబడెను.

సెయింట్ జార్జి జింనాజియంలో విషాదము

౨౨ జనవరి నాడు సెంట్ జార్జస్ జింనాజియంహాలులో కీర్తికాయులగు జార్జిసార్వభౌముని ఆత్మశాంతికై ప్రార్థనలు జరుగును. తర్వాత ఒక అమెరికాదేశపు బిషపు, "ప్రపంచములోని మూడు అద్భుతములు" అను విషయముపై ఉపన్యసింతురు.

గుల్బర్గా కళాశాల విషాదము

గుల్బర్గాకళాశాల విద్యార్థులు — ఉపాధ్యాయులుకూడ ఈక్రింది తీర్మానమును అంగీకరించిరి.

"కళాశాలవిద్యార్థులము ఉపాధ్యాయులము అగుమేము జార్జిసార్వభౌముని నిర్యాణముపై విషాదమునుసూచించుచున్నాము. మా హృదయపూర్వక సానుభూతిని హిజ్ మేజెస్టివారి కుటుంబమునకు తెలుపబడవలెను."

ఉస్మానాబాద విద్యార్థులవిషాదము

ఉస్మానాబాద ఉన్నతపాఠశాలఉపాధ్యాయులును-విద్యార్థులును ౨౨ జనవరినాడు ౧౧ గంటలకు విషాదసభచేసి సార్వభౌముని నిర్యాణముచేతమకు కలిగినవిచారములను వెలిబుచ్చుకొనిరి.

అరబ్బులసంఘ విషాదము

స్థానిక అరబ్బులసంఘమువారు ఒకవిషాదసభనేర్పరచి శ్రీ॥ శ్రీ॥ జార్జిసార్వభౌములు నైజాం ప్రభుత్వమునకు మిత్రులుగా నుండిరనియు-తమ రైతులవిషయమై జాగరూకతతో చూచుచుండిరనియు-వారి నిర్యాణముతమకు విచారకరమనియు, ఎటువంటి తమవిచారమును రాజకుటుంబమునకు తెలుపవలెనని తీర్మానములు హైస్ సాయిటెరసిడెంటుగార్లకు పంపుకొనిరి.

ఆంధ్ర యువతీమండలి దుఃఖము

ఆమండలి కార్యదర్శినియగు యల్లాప్రగడ సీతాకుమారిగారిట్లు వ్రాయుచున్నారు:—

౨౧-౧-౩౬ వ సంగళవారమునాడు పిడుగువలె శ్రీ పంచమజార్జి చక్రవర్తి మరణవార్త తెలియగానే ఆమండలినుండి సాయంకాలం అయిదుగంటలకు కార్యదర్శిని గృహమున సానుభూతిసభ జరుపబడెను. అప్పటికప్పుడే కబురుపెట్టినను చాలామంది స్త్రీలు వచ్చియుండిరి. ఉపాధ్యాయురాలగు శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి అధ్యక్షతవహించెను బాలికలు కార్యదర్శినిచే రచింపబడ్డ ఆత్మశాంతి గీతమును పాడిరి. సార్వభౌముని చిత్రపటము పూలహారములచే అలంకరింపబడెను. కార్యదర్శిని ఈ ప్రభువు జీవితమునుగూర్చి యుపన్యసించెను. అధ్యక్షురాలు బ్రిటిషు ప్రభుత్వవిధానమును గూర్చియు, ప్రభువుగారి శాంతి స్థాపనోద్దేశమునుగూర్చియు ఉపన్యసించెను. తరువాత సభ్యురాండ్రందరును లేచి నిశ్శబ్దముగా నిలువబడి సార్వభౌముని ఆత్మశాంత్యర్థమై ౨ నిముషములకాలము ప్రార్థించినపిదప సభ చాలింపబడెను.

రాజరాజ నరేంద్ర గ్రంథాలయపు మూత

[విలేఖకుడు]

శ్రీ జార్జి సార్వభౌములు పరలోకగతులైరనువార్త ౨౧ వ తేది మధ్యాహ్నమునకు నగరమునందంతటను తెలిసిపోయెను. విషాదసూచకముగా నిజాము రాష్ట్రమునందలి కార్యాలయములన్నియు వారముదినములు మూయుటకు దొరతనమువారినుండి యాజ్ఞవచ్చెను. హనుమకొండలోని శ్రీ రాజరాజ నరేంద్ర గ్రంథాలయము సార్వభౌముని మరణమునకు సంతాపము తెలుపుటకై ౨౧వ తేది మూయబడెను

రజతోత్సవపు రోజులమార్పు

జార్జి చక్రవర్తిగారి మరణమువల్ల దుఃఖసమయమేర్పడుటచే యిటువంటి సమయములో ఎట్టిసంతోషకార్యములను జరుపుట తగినట్టిది లేదు గాన మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు ౨౧ జనవరినాడు రాత్రిపూట ప్రకటింపజేయబడిన అసాధారణ జరీదాద్వారా తమ రజతోత్సవమును రేపటి ఫిబ్రవరినుండి ౧౯౩౬ సెప్టెంబరు మార్చినారు. మరియు యీ రజతోత్సవ సందర్భమున ఏర్పడిన ఆహ్వాన సంఘమువారు వెంటనే వారు రజతోత్సవపు ఏర్పాట్లసందర్భమున చేయు ప్రయత్నములను ఆపివేయవలసినదని ఆజ్ఞనొసగినారు.

ప్రభుత్వఅసాధారణ జరీదాలు

ఇదే ౨౧ జనవరినాటి రాత్రి వెలువరచబడిన అసాధారణజరీదాలోనే బాబె హుకూమతు యొక్క అధ్యక్షులగు హిజ్ యక్సలెన్సీమహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహదరుగారుజార్జి సార్వభౌముని మరణమువలన మ.ఘ.వ. నిజాం ప్రభువుగారికి చాలదుఃఖము కలిగినదని ప్రకటించుచు యీ మహాశోకకరమైన దుఃఖము వలన నిజాం రాష్ట్రమందంతటను ఆఫీసులు బళ్ళున్నియు ౨౮ జనవరి ౧౯౩౬ వరకు ఒక వారమురోజులు మూసియుంచవలసినదిగ ఆజ్ఞను ప్రకటించినారు. జిల్లాలలోమాత్రము యీ ఆజ్ఞ అక్కడికి అందిన తేదినుండి అమలగునని స్పష్టపరుచబడినది.

జార్జి చక్రవర్తిగారి గుణగణములను గూర్చి అభిప్రాయమును ప్రకటించుచు మహారాజా బహదర్ గారు జార్జి చక్రవర్తిగారు పరిపాలించిన కాలమున బ్రిటిషు సామ్రాజ్యమంతటను ప్రజలు శాంతముగాను సుఖముగాను క్షేమముగాను ఉండిరనియు, అందుచే సామ్రాజ్యము స్థిరత్వము నొందెననియు చెప్పుచున్నారు. చక్రవర్తిగారి ఆకారమే మహాగంభీరమనియు, వారి సర్వమానవప్రేమ చాలగొప్పదనియు, కోటి వారి మరణము బ్రిటిషు సామ్రాజ్యములో వారి యెడ భక్తివిశ్వాసములుకల వారందరికిని చాల విషాదకరమనియు ప్రకటించిరి.

ప్రభువుగారు రెసిడెంటును ఆదరించుట

జనవరి ౨౨వ తేది ఉదయము ౧౧ గంటలకు మ.ఘ.వ. ప్రభువుగారు వాలాషాన్ నవాబ్ మొఅజంజా బహదర్ గారితోను మహారాజ కిషన్ ప్రసాద్ బహదర్ గారితోను, బాబెహుకూమతు సభ్యులతోను కలిసి రెసిడెంటుగారి వద్దకుపోయి జార్జి చక్రవర్తిగారి మరణమువలన కలిగిన విషాదమునకై ఆదరించిరి. రెసిడెంటుగారు తమకార్యదర్శితోను, పర్సనల్ అసిస్టెంటుతోను, రెసిడెన్సీసర్జన్‌తోను కలిసి అదేరోజు మధ్యాహ్నము ౧౨-౩౦ గంటలకు చౌమహల్లాకుపోయి మ.ఘ.వ. ప్రభువుగారిని చక్రవర్తిగారి మరణసంతాప సమయమున ఆదరించిరి.

౨౨వ తేది ఉదయము చక్రవర్తి మరణసందర్భమున నిమిషమునకొకటివంతున వారిదెబ్బదియేండ్ల జీవితకాలమునకు సూచకముగా ౭౦ తోపులు వేయబడినవి.

* * * *

బ్రాడ్‌కాస్టు ఉపన్యాసములు

జనవరి ౨౧వ తేదినాటి సాయంకాలము రేడియోలో ఉపన్యసించుచు ప్రకటన శాఖాధ్యక్షులగు మిర్జా అలియార్ ఖాన్ గారిట్లు ప్రకటించిరి.

"ఈరోజు తెల్లవారువరకే గొప్ప దుర్దినమైనది. బ్రిటిషు సామ్రాజ్యమునకేగాక ప్రపంచమంతటికిని నష్టముకలిగినది. అవసరమేది? నిన్న రాత్రి ౧౧ గం. ౫౫ ని.లకు హిజ్ మెజస్టీచక్రవర్తిగారి మరణము వారజబ్బుగా నున్నారని తెలియగానే ప్రపంచమంతయు ఆందోళనపడుచుండెను. పోయినరాత్రే కొంచెము బాగున్నట్లు వచ్చినవార్త తరువాతనే యింతపని జరుగుటవలన దుఃఖము మరింత ఎక్కువైనది. హిజ్ మెజస్టీగారి జూబిలీవెంటనే యిట్లు సంభవించుటచే దుఃఖము మరియు యెక్కువగుచున్నది. ప్రపంచమంతయు సంక్షోభస్థితిలోనున్న యిప్పటి సమయములోనే ఇదిసంభవించుట దుఃఖమును మరింత దుర్భరముచేసినది.

* * * *

చక్రవర్తిగారు ఉపయోగించిన మంచిగొప్ప పలుకుబడియొక్క విశేషముల నన్నిటినిగూర్చి వ్రాయుట ముమ్ముందు బోవు చరిత్రకారులపని కాని ఇంగ్లాండులోను యితర దేశములలోను రాజకీయములను జాగ్రత్తగా గమనించినవారికిగాని చక్రవర్తిగారి సలహాలవలన అన్యథా కలిగియుండవలసిన గొప్ప కష్టము లనేకసమయములలో తప్పిపోయినవని సామ్రాజ్యమునకు యీ మరణముచేకలిగిన నష్టము తీరనేరదు. హిందూదేశములో అనేక గొప్ప సంగతులు జరిగినకాలములో చక్రవర్తిగారు యీదేశపు అదృష్టములకు వివేకముతో అధినేతయై యుండిరి. కావున వారిమరణము యీదేశమునకు ప్రత్యేకముగ దుఃఖకారణము. అందులో మ.ఘ.వ. నిజాంప్రభువుగారికిని చక్రవర్తిగారికిని గల సంబంధము అందరికిని తెలిసినదే. కావున మ.ఘ.వ. ప్రభువుగారి రాష్ట్రములో కలుగునంతదుఃఖము హిందూదేశములో మరియే యితరరాష్ట్రమునకుగాని కలుగదు.

బొల్లారంలో ప్లేగు

బొల్లారంలోనున్న సైనికశిబిరములలో ప్లేగుయున్నదని అనుమానము కలుగుచున్నది. నివారణప్రయత్నములు తీవ్రముగా జరుగుచున్నవి.

జీవితభరణముల మంజూర్లు

మహారాజా సర్ కిషన్ ప్రసాద బహదరుగారి ఆజ్ఞానుసారము సయ్యదుహుసేనుషీరాజకిని నెల ౧కి ౫౦ కల్దారులచొప్పున.

దర్భుందుసంస్థానపు నివాసియగు సయ్యదు అమీరొద్దీన్‌ఖునెలంకి ౧౫ రూ హాలీచొప్పున జీవితభరణము నిచ్చుటకు మంజూరు చేయబడినది.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy.

డోంగ్రేగారి

బాలామృతము

[illegible]

కె. టి. డోంగ్రే అండ్ కో.

గిర్గాం, బొంబాయి.

MARGO SOAP

CALCUTTA CHEMICAL

Ballygunge, Calcutta

[illegible]

బజారు ధరలు

దస్తువారామనగారు

(హైదరాబాదు [illegible])

[illegible]

	11 పైసా
[illegible]	[illegible]

హైదరాబాదకోఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటి లిమిటెడ్

[illegible]

ఈ ప్రభుత్వ [illegible]

మ. ఘ. వ. నిజాం స్టేటు రైల్వే

ప్రకటన

[illegible]

హైదరాబాదు (దక్కన్) [illegible] 1936 మార్చి 2 వ తేదివరకు, [illegible]

[illegible] (1 1/4) [illegible] హైదరాబాదు డి. జి. (నాంపల్లి), హైదరాబాదు [illegible]

3 సంవత్సరములపై బడి 12 సంవత్సరముల లోపలి పిల్లలకు [illegible] చార్జి చేయబడును.

[illegible] 1936 మార్చి 6 వ తేది [illegible] ప్రయాణము ముగించవలెను.

[illegible]

1936 ఫిబ్రవరి 24 వ తేదినుండి 1936 మార్చి 21 వ తేదివరకు హైదరాబాదు (దక్కన్) లో జరుగు [illegible] హైదరాబాదు డి. జి. (నాంపల్లి), హైదరాబాదు [illegible]

[illegible] 1936 జనవరి 25 వ తేదినుండి 1936 ఏప్రిల్ 23 వ తేదివరకు [illegible]

[illegible]

హైదరాబాదు-దక్కన్ 23—11—1935

డి. వి. [illegible],

[illegible]

నువాసనగల ఆముదము

(పరిశుద్ధమైనది, గ్యారంటి)

[illegible]

(అన్ని చోట్లను దొరుకును)

దిఇన్ఫెక్షన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

(హైదరాబాదు—దక్కన్)

చేత తయారు చేయబడినది

ఫర్మాను {
౫ వ ఇష్పందారు. సంపుటము ౭౭౨ సంచిక ౬ గైరుమామూలి జరీదా ద్వారా ప్రభువుగారు, ఈక్రిందిఫర్మాను జారిచేసిరి.
౨౫ వ జనవరిరోజు జార్జిసా ర్వభౌముని దేహమును సమాధిచేయుచుండుగాన సాధ్యమైనంతవరకు వ్యాపారము, శుభకార్యములు ఆపివేయవలయును.

వెస్టెండు టాకీసులో

శనివారం ౨౫ వ జనవరినుండి బుధవారం ౨౯ వ జనవరివరకు

యు. ఏ. యు. వారి

అటవీ దృశ్యము

Sequdia

జి. ఎ. హొప్కిన్సు—సినిమాటోగ్రాఫి

గార్ల అత్యద్భుత నాట్యములు

రివోలి టాకీసులో

(సికింద్రాబాదు)

నేటిరాత్రి నాట్యసంఘము

Dance Band—

గురువారము ౩౦ వ జనవరి నుండి

చిన్న స్నేహితుడు

Little Friend

రాయల్ టాకీస్‌లో

నేటిరాత్రి

స్త్రీ ధర్మము

వచ్చుచున్నది

రూప్ లేఖ

కృష్ణాటాకీస్‌లో

శనివారము ౨౫ వ జనవరినుండి

మెఱపు యోధుడు
Lightning Warrior

"రిన్ టిన్ టిన్"

(Rintintin) అను అద్భుత కుక్క నటించు పూర్తి ఫిల్ము చూపబడును.

బుధవారము ౨౯ వ జనవరినుండి

కామలత

వెస్టెండుటాకీసులో

౩౦ జనవరి గురువారం

హిందీ ఫిల్ము

ధర్మాత్మా

మహాత్మా ఏకనాథ్

హరిజనోద్ధారకుని

జీవితములోని ముఖ్యఘట్టము

ఇందులో నటించినవారు:—

మహారాష్ట్ర స్టేజి అగ్రగణ్యుడగు బాలగంధర్వుడు

ప్రహ్లాదలోని-కోకిలగాత్రి పత్ని ప్రభ అమృతమంథన్‌లోని చంద్రమోహన ఎనిమిదేండ్ల వసంతి

అందరకు సుస్వాగతము

౧౬ వ శతాబ్దమున, మహారాష్ట్రములోని హరిజనోద్ధారకుడు పుట్టెను. అతడు ఏకనాథుడను మహాత్ముడు. ఆయన మహిమను తెలుసుకొనుటకు ఇంట నుండకొనక, నుండి బయలుదేరి ఫిల్ములో చూచుడు—సినిమాగృహమునకు—

టిక్కట్లు దొరకలేదని నిరాశ జెందక త్వరపడుడు